# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 4.1.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 190 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 5-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: పంచమి రాత్రి 10-01 వరకు. నక్షత్రం: శతభిషం రాత్రి 9-23 వరకు. వర్జ్యం: రాత్రి 3-29 నుంచి తెల్లవారుజామున 5-01 వరకు. రాహుకాలం: ఉదయం 9-34 నుంచి ఉదయం 10-57 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-48 నుంచి ఉదయం 8-17 వరకు. అమృతకాలం: పగలు 2-28 నుంచి సాయంత్రం 4-00 వరకు.



**హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం**

చైనాలో వేగంగా వ్యాపిస్తున్న మహమ్మారి

పెరుగుతున్న కేసులు

అప్రమత్తమైన భారత్

› 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

**• మళ్లీ యూరియా బారులు**



కాంగ్రెస్ రాకతో రైతులకు ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. యూరియా కోసం సొసైటీల ఎదుట బారులు కనిపిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి, జగిత్యాల జిల్లా కథలాపూర్, ములుగు జిల్లా బయ్యారం మండలాల్లో యూరియా కోసం రైతులు అవస్థలు పడ్డారు.

**• నీరు లేక ఎండుతున్న నారు**



ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు నారును కాపాడుకోవడం కోసం నానా కష్టాలు పడుతున్నారు. పోచారం ప్రాజెక్టు నుంచి నీటిని సర్కారు విడుదల చేయకపోవడంతో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేటలో ప్రధాన కాలువ కిందనే ట్యాంకర్లతో నీటిని తెచ్చి తుకం తడుపుతున్నారు. నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని రైతులదీ ఇలాంటి పరిస్థితే. కాళేశ్వరం నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు బిందెలతో నీళ్లు తెచ్చి పొలాలు తడుపుకొంటున్నారు.

**• టమాట మంటలు**



దళారీకే ధర దక్కుతుండగా, టమాట పండించిన రైతుకు మాత్రం నష్టమే మిగులుతున్నది. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం నవాబ్‌పేటలో శుక్రవారం ఐదెకరాల టమాట పంటను రైతులు దహనం చేశారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తే కనీసం కిరాయిలు కూడా గిట్టుబాటు కావడం లేదని రైతులు నల్ల హరిగౌడ్, నల్ల రవిగౌడ్ ఆవేదన వ్యక్తంచేశారు. ఒక్కో క్రేట్ బాక్స్ మీద కేవలం 10 రూపాయలే మిగులుతున్నాయని వారు వాపోయారు.

# ఊరు దాటితే టోల్ తీసుడే!

పంచాయతీ, ఆర్‌అండ్‌బీ రోడ్లు ప్రైవేట్ పరం




- సర్కార్ 40%, ప్రైవేట్ 60% భాగస్వామ్యం
- హ్యామ్‌తో 30వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- మూడేండ్లలో పూర్తికి ముఖ్యమంత్రి ఆదేశం
- ఇక వందల సంఖ్యలో రానున్న టోల్‌గేట్లు
- గ్రామాల్లోనూ ఏర్పాటు చేసే అవకాశం
- ప్రభుత్వ నిర్ణయంతో ప్రజలపై పెనుభారం

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): ఇక రాష్ట్రంలో ఒక ఊరి నుంచి మరో ఊరికి వెళ్లాలన్నా టోల్ ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితి రాబోతున్నది. ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్ల రోడ్లను హైబ్రిడ్ యాన్యుటీ మాడల్ (హ్యామ్) విధానంలో నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రంలో దాదాపు 30 వేల కిలోమీటర్ల రోడ్లను ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీటీ) నిర్మించనున్నారు. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో టోల్ గేట్లు రానున్నాయి. సాధారణంగా రోడ్ల నిర్మాణంలో రెండు రకాలుంటాయి. మొదటిది ఈపీసీ. దీన్ని ఇంజినీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్‌స్ట్రక్షన్ విధానం అంటారు. ఇందులో ప్రభుత్వం డబ్బులు చెల్లించి ప్రైవేట్ సంస్థతో రోడ్ల డిజైన్లు, నిర్మాణం చేయిస్తుంది. నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే చూసుకుంటుంది. రెండోది బీవోటీ. దీన్ని బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానం అంటారు. అంటే ప్రైవేట్ కంపెనీలు రోడ్డు నిర్మించి కొన్నేండ్లపాటు టోల్‌గేట్ల ద్వారా ప్రజల నుంచి పన్నులు వసూలు చేసుకుంటాయి. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత ఆ రోడ్లను ప్రభుత్వానికి అప్పగిస్తాయి. ఈ రెండు విధానాలను కలుపుతూ తెరమీదికి › 2వ పేజీలో



## హైదరాబాద్‌కు కాళేశ్వరం నీళ్లు!

- కొండపోచమ్మను కాదని మల్లన్నసాగర్‌కే సర్కారు మొగ్గు
- 20 టీఎంసీల తరలింపు అంటూ అంచనా వ్యయం భారీగా పెంపు
- 7300 కోట్లతో గోదావరి ఫేజ్-2
- మంజీరా పాత లైన్‌కు ప్రత్యామ్నాయంగా మరో పైపులైన్
- జలమండలి భేటీలో సీఎం నిర్ణయం

› 5

# రైతుబంధుకు రాం రాం!

## శాసించే స్థాయి నుంచి యాచించే స్థాయికి రైతన్నను దిగజారుస్తరా?: కేటీఆర్

- ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏంచేశారు?
- మళ్లీ రైతులు ప్రమాణపత్రాలు ఇచ్చుడెందుకు?
- అన్నదాతలను దొంగలుగా చిత్రీకరిస్తే ఊరుకోం
- ప్రభుత్వమే హామీలపై ప్రమాణపత్రాలివ్వాలి
- ఏ ఊర్లో ఏ రైతుకు ఎంత రుణమాఫీ అయిందో దమ్ముంటే జాబితా బయటపెట్టు.. రేవంత్‌రెడ్డీ!
- ఏ ఊర్లో బోనస్ ఎంతమందికి ఇచ్చావో చెప్పు
- రైతు కూలీలు ఎంతమంది ఉన్నారో లెక్క తేల్చు
- మేం జమచేసిన 7,500 కోట్లే ఇచ్చారే తప్ప
- రైతు భరోసా కింద రూపాయి కూడా ఇవ్వలేదు
- ఎన్నికల ముందు అందరికీ అన్నీ ఇస్తమన్నరు
- ఇప్పుడు కొందరికే ఇస్తమని కోతలు పెడుతున్నరు
- రాష్ట్ర సర్కారును రైతులు ఊరూరా నిలదీయాలి
- రైతులకు ప్రభుత్వం పడ్డ బాకీపై పోస్టర్లు అంటిస్తం
- 2,3 రోజుల్లో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్




"రేవంత్‌రెడ్డీ.. ఏ ఊర్లో ఏ రైతుకు ఎంత రుణమాఫీ అయిందో దమ్ముంటే బయటపెట్టు! ప్రజలకు కూడా తెలుస్తది! ఏ ఊరిలో ఎంత మంది భూ యజమానులు, కౌలురైతులు ఉన్నరో స్పష్టంగా చెప్పాలి. ఏ ఊరిలో ఎంతమందికి బోనస్ ఇచ్చావో బయటపెట్టు. రైతు కూలీలు ఎంత మంది ఉన్నరో బయటపెట్టు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు అఫిడవిట్లు దేవుండ్ల వద్ద పెట్టారు.. మేం రాగానే అమలు చేస్తామని డిక్లరేషన్ల పేరిట బిల్డప్‌లిచ్చారు. ఇప్పుడు దిక్కుమాలిన విధానాలు తెస్తున్నరు." -కేటీఆర్

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): రైతును రాజును చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ తెచ్చిన విప్లవాత్మకమైన రైతుబంధు పథకాన్ని ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రచేస్తున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులు కాకుండా రైతులు మళ్లీ కొత్తగా ఎందుకు ప్రమాణ పత్రాలు (సెల్ఫ్ డిక్లరేషన్లు) ఇవ్వాలి? అని ప్రశ్నించారు. ప్రమాణ పత్రాలు ఇవ్వాల్సింది రైతులు కాదని, రేవంత్‌రెడ్డి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని దేవుళ్లపై ఒట్టేసిన రేవంత్‌రెడ్డి, నేడు కొందరికే కొన్ని ఇస్తామని కోతలు ఎందుకు పెడుతున్నారని నిలదీశారు. 'ఏ ఊర్లో ఏ రైతుకు ఎంత రుణమాఫీ అయిందో దమ్ముంటే జాబితా బయటపెట్టు. ఏ ఊరిలో బోనస్ ఎంత మందికి ఇచ్చావో చెప్పు. ఒక్కో గ్రామంలో కౌలు › 2వ పేజీలో



**పేరెంట్స్ సమ్మతిస్తేనే పిల్లలకు సోషల్ మీడియా**

డాటా ప్రొటెక్షన్ చట్టం ముసాయిదా విడుదల

› 7

**వణుకుతున్న తెలంగాణ**

పడిపోయిన ఉష్ణోగ్రతలు

సిర్పూర్, గిన్నెదారిలో 6.5 డిగ్రీలు నమోదు › 2

**హైకోర్టులో 1,673 పోస్టులు**

దరఖాస్తుకు ఈ నెల 31 తుది గడువు › 10








శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగిన బీసీ మహాసభలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

# 42% కోటా ఇవ్వాల్సిందే

## బీసీ డిక్లరేషన్‌పై మాట తప్పితే తరిమికొడతాం: బీసీ మహాసభలో ఎమ్మెల్సీ కవిత

- కామారెడ్డి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ అమలు చేయాలి.. కేంద్రం కులగణన చేపట్టాలి
- బడుగులంటే కాంగ్రెస్, బీజేపీకి ఎందుకంత చులకన?.. హామీలపై అడగటం తప్పా?
- బీఆర్‌ఎస్ హయాంలో బీసీల అభివృద్ధి.. దీనిపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధం
- నెహ్రూ జమానా నుంచీ దగా.. చెప్పింది తప్పయితే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- బీసీల పక్షాన మేం నిలబడితే ఈ ప్రభుత్వానికి భయమెందుకు?: కల్వకుంట్ల కవిత

"బీసీలకు కాంగ్రెస్, బీజేపీ తీరని అన్యాయం చేశాయి. నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా. ప్రాంతీయ పార్టీల ద్వారా కేసీఆర్, ఎన్టీఆర్ బీసీలకు న్యాయం చేశారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు బీసీలకు పెద్దపీట వేశాయి." -ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

› 10




# మరో 3,000 కోట్ల అప్పు!

ఆర్బీఐ నుంచి ఇప్పటికే 56 వేల కోట్ల రుణం తీసుకున్న కాంగ్రెస్ సర్కార్

7న బాండ్లవేలంలో పాల్గొనాలని నిర్ణయం

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పదేపదే చెప్పుకొస్తున్న ప్రభుత్వం అప్పులో రామచంద్రా అంటూ భారత రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) ముందు క్యూకట్టేందుకు పోటీపడుతున్నది. రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఆర్బీఐ నుంచి రూ.56,026 కోట్ల అప్పు తీసుకోగా మరో రూ.3,000 కోట్లు తీసుకునేందుకు సిద్ధమైంది. రాష్ట్ర ఆర్థికశాఖ రూ.1,000 కోట్ల విలువైన 3 బాండ్లను 24 ఏండ్లు, 29 ఏండ్లు, 30 ఏండ్ల కాలానికి ఆర్బీఐకి జారీచేసింది. ఈ నెల 7న నిర్వహించే వేలంలో పాల్గొని రూ.3,000 కోట్ల రుణం పొందేందుకు సిద్ధమైంది. ఈ నెలలో 4 మంగళవారాల్లో ఆర్బీఐ నిర్వహించే వేలంలో పాల్గొని రూ.10,000 కోట్ల రుణసమీకరణ చేయనున్నది.

# రైతుల నెత్తిన గ్రీన్‌ఫీల్డ్ పిడుగు!

- గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుకు మరోమారు భూసేకరణ చేసిన ప్రభుత్వం
- ఇప్పటికే ఓఆర్‌ఆర్ నుంచి పంజాగూడ వరకు సేకరణ పూర్తి
- మీర్‌ఖాన్‌పేట-ఆకుతోటపల్లి రెండోవిడతకు నోటిఫికేషన్
- మొత్తంగా 550ఎకరాలు సేకరించే యోచనలో సర్కార్



రంగారెడ్డి, జనవరి 3 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లాలో రైతులపై మరోమారు గ్రీన్‌ఫీల్డ్ పిడుగు పడనున్నది. మీర్‌ఖాన్‌పేట సమీపంలో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు కోసం రెండో విడత భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. మీర్‌ఖాన్‌పేట నుంచి కుర్మిద్ద, కడ్తాల్, ముద్విన్, ఆమనగల్లు మీదుగా ఆకుతోటపల్లి వరకు సుమారు 21 కిలోమీటర్ల మేర 330 అడుగుల వెడల్పు రహదారి నిర్మాణానికి 554 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం మూడురోజుల క్రితం నోటిఫికేషన్ జారీచేసింది. దీంతో మరో రెండుమూడు రోజుల్లో గుర్తించిన భూముల నుంచి సర్వే చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే తొలి › 5వ పేజీలో

## ఎక్కడి నుంచైనా పెన్షన్

- ఏ బ్యాంకు నుంచైనా పొందేందుకు వీలు
- పెన్షన్‌దారులకు ఈపీఎఫ్‌వో గుడ్‌న్యూస్
- దేశవ్యాప్తంగా కేంద్రీకృత విధానం అమలు
- 68 లక్షల మందికి పైగా పెన్షనర్లకు లబ్ధి

› 8

# భూములు అమ్మలేం.. కుదువ పెడదాం

- భూముల వేలానికి ప్రభుత్వం వెనుకంజ
- గతంలో ఎకరానికి 100 కోట్ల ఆదాయం
- ఏడాదిగా రియల్ ఎస్టేట్ ఢమాల్
- వేలానికి వెళ్తే సగం ధర కూడా డౌటే
- తనఖా పెట్టడమే ఉత్తమమని యోచన

హైదరాబాద్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ఏడాది పాలనలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. హైదరాబాద్‌లో అయితే చిన్నజాగ, ఇల్లు కొనాలన్నా, అమ్మాలన్నా జనం బెంబేలెత్తుతున్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎలాంటి పిడుగు వేస్తుందోనని రియల్ ఎస్టేట్‌కు ఆమడదూరంలో ఉంటున్నారు. రియల్ పరిస్థితి దారుణంగా తయారైందని ప్రముఖ కంపెనీల అధ్యయనాలు, వ్యాపారవర్గాలు చెబుతున్నాయి. కానీ రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి ఢోకా లేదని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు చెప్పుకొస్తున్నారు. ఇదంతా పైపై మాటలేనని, అసలు సంగతి దాచిపెడుతున్నారని తెలుస్తున్నది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ › 5వ పేజీలో

## తగిన పరిహారం ఇవ్వకుండా భూమిని లాక్కోలేరు

- మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాల్సిందే
- జాప్యం జరిగితే బాధితులు ఎందుకు నష్టపోవాలి?
- భూసేకరణ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు

› 7